# వన్ ఈక్వల్ టు వన్

—— శ్రీమతి కొలిచిన (తర్లుపాటి) వాణి



## పెద్ద కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

ఒక్కదాన్నీ రైలు దిగాను. అది చాలా చిన్నస్టేషను. పది గంటల రాత్రి ప్రియుడు వదిలివేసిన వ్యధిత యోగినిలా ఉంది నిశి. ఆమె గాఢ నిశ్వాసాల్లో ఉండీ ఉడిగీ ఆకుల చప్పుడు.

స్టేషన్ మాస్టరు ఎర్రజెండా ఊపడంతో రైలు కదిలింది. కాసేపు అటూ ఇటూ తిరుగుతూ నేను కూర్చోవాలని చోటుకోసం వెతకసాగాను.

ఉన్న ఒకళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. స్టేషన్‌మాస్టరు తన గదిలోకి వెళ్ళి కూర్చున్నాడు. కనుచూపుమేరలో మనిషి అలికిడేలేదు.



ఒక్కదాన్ని కనులు చించుకొని కూర్చు నే తావు కొరకు వెతికివెతికి చివరకు ఒక బెంచీమీద చతికిలబడ్డాను. ఈ స్టేషన్‌లో ఒక్కదాన్ని కూర్చోవడం ఎవరన్నా చూస్తే ఏమనుకుంటారో? లేదా నేను చెప్పినా నమ్ముతారో లేక నా ధైర్యానికి అచ్చెరువు పొందుతారా? లేక నవ్వుకుంటారో ఎగతాళి గా? క్షణంసేపు నా మనసు ఊహాలోకంలో విహరించింది. నాకు ఆలోచిస్తూ పరిసరాల్ని మరిచిపోవటం నా హాబీ. ఇంతలో స్టేషన్ మాస్టరు టార్చిలైటు వేసుకుంటూ నా దగ్గరకు వచ్చి "ఎవరదీ?" అని అడిగాడు. నేను రేపు ఇంటర్వ్యూకు అటెండు అవ్వవల సిన విషయం చెపుతూ దానివల్ల రాబోయే రైలు కోసం వెయిట్ చేస్తున్నానని చెప్పాను. ఆయన చిరునవ్వు నా కనులు దాటిపోలేదు. బహుశ నమ్మలేదేమో? నాకు అనుమానం వచ్చింది.

"అయితే ఇక్కడ దేనికి? ఈ చలిలో? లోపల రూములో కూర్చోండి" అంటూ ముందుకు నడిచాడు స్టేషన్ మాస్టరు.

అలాగే సిమెంటు బెంచీ మీద కూర్చు న్నాను. అయిదు నిమిషాలు అయిదు యుగా ల్లా భారంగా గడిచాయి. ఉన్నట్లుండి ప్రకృతి లో చైతన్యం ఆరంభమైంది. సన్నని తుంపర , వెనువెంటనే ఈదురుగాలి నా రెండు చెంపల్నీ సవరించింది.

ఈ వానలో, ఈ ఈదురుగాలిలో, ఈ ఏకాంతంలో, నా జీవితంలో అపూర్వ సంఘటన అనబడేది ఏదైనా జరిగితే? నా మనసుకి ఊహించటం సరదా! ఒక్క పది నిమిషాలు గడిచాయి. ఇంతలో ఎక్కడ నుండో సన్నని రోదన ధ్వని వినవస్తోంది. నా గుండె లోతుల్ని స్పృశించి, నా మనసును వికలం చేస్తూన్న విలాపమది! ఇంత రాత్రివే ళ! ఎవరో! ఎందుకో? నా పాదాలు ఆ ధ్వని చెంతకు త్వరత్వరగా అడుగులు వేసాయి. ఓ స్త్రీమూర్తి మోకాళ్ళ మీద తలాన్చి విలపిస్తు న్న దృశ్యం గోచరమైంది. వినీల కేశపాశాల్ని బంధించకుండా వదిలివేయటంతో వెనుకని ంచి ఆ దృశ్యమొక అద్భుత సౌందర్య చిత్రంలా వుంది. ఆమె శరీరవర్ణం చీరతో కల్సిపోయి, నిపుణుడైన శిల్పి చెక్కిన సజీవ పాలరాతి ప్రతిమలా వుంది.

"ఎవరమ్మా... నువ్వు? ఎందుకేడుస్తు న్నావు?" నా ప్రశ్నకామె తలెత్తి చూసింది. ఆమె నేత్రాలు అగ్నిగోళాలల్లే వున్నాయి. ఆమెవి సజీవమైన సోగకన్నులని, అద్భుతాకర్ష ణ శక్తి కలవి అని ఆ సన్నటి లైటు కాంతిలో నా కనిపించింది. కన్నీరు తుడుచుకొని ఆమె నా దెస చూసింది. నేనామె వంక ఆసక్తిగా చూస్తున్నాను.

"ఏటి సెప్పను తల్లీ... నాకతేటి సెప్ప ను. ఆరుస్తారా? తీరుస్తారా?" నువ్వేం చేయగలవని ముందే ప్రశ్న— నిజమే నేనేం చెయ్యగలను. చేసినా చెయ్యకపోయినా, ఎదు టివాళ్ళు అంతకష్టంలో వుంటే, అందుక్కా రణం తెలుసుకొని, నాలుగు సానుభూతి మాటలు చెప్పటం మానవ లక్షణం కదా! "నీ కష్టాన్ని నేను తీర్చలేకపోవచ్చు. కానీ నా చేతనైన సహాయం చేస్తాను" -

వర్షాకాల గాఢాప్రజ్వలిత తటిల్లతను చూచి పురివిప్పి ఆడిన నెమలి పోలికే అయ్యాయి ఆమె కన్నులు. "నిజంగా నా కొడుకును నాకు తెచ్చిస్తారా అమ్మా"

ఆమె జీవితం ఏమిటో... ఆలోచనలో

పడ్డాను. అంతలో ఆమె కథనం మొదలెట్టింది.

''చోడారం మా యమ్మది. అయ్య చిన్నప్పుడు పోయాడు. మా యమ్మ నీ యింటో, నీ యింటో పనిసేసి నన్ను పెద్దసేసింది. గన్నేరుపువ్వులా పెరిగి... గుమ్మడి తీగలా ఎదిగాను. పూసే మందారాలు, ఆకసంలో చుక్కలు నాకు సినిమా సంగీతాన్ని ఇనిపించేవి. ముద్దబంతి పూలల్లో ముద్దుగుమ్మలు కనిపించేవోరు. ఆ వయసే అలాటిది! పెపంచకమంతా నానే అన్పించేది

అయితే

ఓ రోజున మా యమ్మ పనిసేసే ఇంటి యజమాని మా ఇంటి కొచ్చాడు. అతగాడికి ఏభై ఏళ్ళపైమాటే. జుట్టు నెరిసింది. కళ్ళల్లో జీవం లేదు... ఇస్త్రీ ఖద్దరు పంచె, లాల్చీ ఏసినాడు. మా యమ్మతో పనిలో కెల్లినపుడు సూసినాడంట. నానంటే మనస యిందట. వాడి కల్లు కాలిపోను. దొంగసచ్చివోడు... ఆడికీ... పెళ్ళాం బిడ్డలున్నారు. తల్లి... నిజం సెబుతున్నాను... నాకి పెపంచకంలో తెలిసిందీ తక్కువే.

అయితే...

నాకూ ఆసెలున్నై.... నాకూ మనసుంది! నా మనసును యేలేవాడు ముసిలోడు కాదు. నేను కోరుకునేవాడికి మిలమిలలాడే చెక్కిళ్ళుండాల... నల్లటి జుత్తుండాల మెరిసే కళ్ళుండాల.

ముసిలాడు మా యమ్మకు, ఎదురు డబ్బిస్తనన్నాడు. నాక్కావలసింది నీ అమ్మి నేనుంచుకుంతాను. ఏ తిరకాసు ఎట్టను... ఏటేటో సెప్పాడు. అమ్మకిష్టవయింది. ఆ యెనక నేనెంత గోలెట్టినా లెక్కెట్టింది కాదు.

''లావు డబ్బున్నాది ముసిలోడికి. వణ్ణం లేకుండా మురికి గుడిసెల్లో కుక్కిమంచంలో పదుకోడమేటి బతుకు. మా లచ్చిలాగ పందిరి పట్టెమంచాల మీద, పట్టుపరుపుల మీద అమ్మోరులాగ నగలన్నీ ఏసుకొని కడుపునిండా కూడుతినటంలో సుకమున్నా



ది పిచ్చిమొకమా!'' అంది. నీకు ఏటీ తెలీదు అంది. తెలీకపోతే ఇనుకోవాలంది ఇంకేటేటో అంది. ఏటన్నా అమ్మ ముసిలోడు పార్టీవే.

నా ఆసెలన్నీ బూమట్టమైనాయి — నా కన్నీటికి సూరీడూ, బూదేవీ గోరంతైన యేద్చేరు కాని, అమ్మ మనసు మాత్తరం కరగలా... ఓ రోజు ముసిలోడు ఇంటికి తీసుకెల్లాడు. తాళికట్టేడు. మా యమ్మ సెప్పినట్టు పందిరి మంచాలమీనే పండుకున్నాను. ఎన్నో రకాలతో కూడే తిన్నాను. లమ్మోరిలాగ నగలే వంటినిండా ఏసుకున్నాను.

ఏసుకున్నాను. బలిమిని వన్నీడికి తెచ్చేడుకాని మనసుని దోచుకోగలడా?

ఒక సంవత్సరం గడిసిపోయింది.

ఏనుగులాంటి మనిషిని పీనుగయినాను. నన్నుసూసి మాయమ్మ విలవిల్లాడిపోనాది. "నీకేటయింది... అలగయిపోనావు?'' అని అమ్మ అంటే నానేటి సెప్పను?

"ఈ ముసిలోడిలో జీవం లేదని సెప్పనా? ఆడు దగ్గరకొస్తే నా వొల్లు బగ్గున మండుతున్నాదని సెప్పనా? ఆడి అనుమానపు సూపులకి, మాటలకి నా మనసు ముక్కలయిందని సెప్పనా? నానో బిడ్డ నెత్తుకుంటాననే ఆసెపోనే పోయిందని సెప్పనా? నానేమీ సెప్పలేకపోయినాను. ఏడుపుకు బదులు నాకెందుకో నవ్వు వచ్చింది.

ఒక్కసారి నవ్వి... నా ఇంటో సానాగదులున్నై కాబట్టి పక్కగది కెల్లి విసుగెట్టి తొంగున్నాను.

ఏటో ఎర్రి మొకం.... సెప్పవే సెప్పదు మనసులో ఏటుంటదో! అనుభవించటం తెలీకపోతే మరేది మార్గం?'' అమ్మ మాటలు నాకిన్పిస్తున్నై...

నా బతుకేం బతుకు? డబ్బుంటే సాలు బతుకయిపోనాదా? మనసుకు సుకముండొద్దు.

నాకు బిడ్డలంటే గొప్ప కోరిక.... అంతటి అదురుష్టముంటేనా! ముసులోడిగుడ్ల మీద పన్చేసేవోడు రంగరాజు పొడుగ్గా. బలంగా ఎర్రగుర్రంలా ఉండేవోడు. ఎల్తుంటే భూమి ఇలాగ అదిరి పోతూండేది ఆడిమీద నాకు మనసయింది. ముసిలోడు పట్నం ఎళ్లిన రోజున ఎటో పనున్నాదని వచ్చేడు. నన్ను సూసాడు. ఆడికీ నేనంటే మనసేనని సెప్పిండు. ఇంకేటుంది సెప్పేందుకు వయసులో ఉన్నాము. ఒకటయిపోనాము— రంగరాజే నా మనసుకి రాజు— పుస్తికట్టకపోయినా... అందులో సుకమేమిటో సుపించింది రంగరాజే...

నా సిన్నప్పటి కలలని నిజం సేసింది రంగరాజే... నాకు బిడ్డను పెసాదించిందీ రంగరాజే.

నేను కడుపుతోనున్నానని తెలిసి ముసిలోడి కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయినాయి. నాకు పండంటి కొడుకు పుట్టాడు. పిల్లడికి రెండేళ్లు వచ్చాయి. నేను చాలా నాగరికం నేర్చాను. నా కట్టూ బొట్టూ మారింది. పిల్లడ్ని ఎత్తుకొని ఇరుగమ్మలు పొరుగమ్మల ఇళ్ళకి వెళ్లటం సినిమాలకి పోవటం నేర్చినాను. ముసిలోడికి ఇయ్యన్నీ గిట్టేవి కావు.

దురదృష్టం నా నెత్తిమీదుంది. ఓరోజున దొరికిపోనాం ముసిలోడికి— నేనూ రంగారాజూ. దాన్తో ముసిలోడు ఇంతెత్తు

లేచినాడు. రంగరాజునీ, నన్నూ నానా మాటలూ ఆడినాడు. నన్నిల్లు ఇడిసి పొమ్మన్నాడు. ఈడు నా బిడ్డకాడు. రంగడి బిడ్డేనన్నాడు. నన్నూ, నా బిడ్డనీ, ఎళ్లగొట్టి తలుపులేసినాడు— ముసిలోడు— దానికి నేనూ, రంగరాజూ ఏటే బాధపడలేదు. ముసిలోడి పీడ ఇరగడయిందని అనుకున్నా—

కాని ఆ తెల్లారే...

గోరం జరిగిపోయింది. రంగడ్ని సావగొట్టి తుప్పల్లో ఏసినారట! పాణం పోనే పోయిందట. ఊరంతా జనం సూసి ఒకటే సెప్పుకుంటున్నారని నూకాలు పరిగెత్తి నాకాడకి వచ్చి సెప్పింది. నాకున్న ఒక్క ఆసె ఆరిపోయినాది.


లోకంలో నే వొంటరిదాన్నయిపోయాను. నాకు ఇంటి తలుపులు మూసుకుపోయినాయి. నా వొంటి తలుపులన్నీ నా రాజుతో బుగ్గయిపోనాయి... తల్లీ... బుగ్గయిపోనాయి... వెక్కి వెక్కి ఏడ్చిందామె.

కాసేపటికి సంబాళించుకుని మళ్ళీ మొదలెట్టింది.

పిల్లాడిని తీసుకొని పట్నం వచ్చినా... నాలుగిండ్లలో పాచిపని చేసుకొని బ్రతుకు ఈడుద్దామంటే ఇంటిగల అమ్మగార్లు నన్ను పైనించి క్రిందవరకూ కాల్చేలా చూసేవారు.

"ఇంతందంగా ఉన్నావు. నీకు పనెందుకు" నాలాటి వాళ్ళు పన్లు చేసుకోగూడదా? నాకేం సెయ్యను? అందంగా వుంటే వొల్లమ్ముకోవాలా? అందంగా ఉండటం నా తప్పా...?

నా జీవితంలో నా అందం శాపమయి ఎంట బెట్టింది. నేనింత అందంగా ఉంటంతోనే ముసిలోడు నా మీద కన్నేసినాడు. మద్దిన రంగరాజు బతికున్నంత కాలం నా అందం వరం అయింది. అతను పోయాక నేనీలోకంలోకి వచ్చే తలకి శాపం అయింది. ఇంతకీ నేను సెప్పేదేంటే నాసేత పని చేయించుకోటానికి అమ్మగార్లు బయపడేవో



## ప్రాబ్లెం

ఆండాళ్ళు అంది అవతారంతో—

"పక్కింటి పరమేశం వాళ్ళావిడ్ని రోజూ షికారు తీసుకెళ్తాడు... హు... మీరూ వున్నారు!"

"పరమేశానికి వాళ్ళ మామగారు స్కూటర్ ఇచ్చారు కాబట్టి అలా తీస్కెళ్ళ గలుగుతున్నాడు. నాకెలా సాధ్యం?"

"అదేం మాట? మా నాన్నా కూడా మీకు స్కూటరిచ్చాడుగా?"

"ఐనా అసాధ్యమే కదా? స్కూటర్ బదులు మీనాన్న లారీ ఇచ్చివుంటే ఈ ప్రాబ్లమ్ ఉండేది కాదు!"

—మోటూరి రాధ (సికింద్రాబాద్)

రు.

నిజమే! ఆళ్ళు బయపడ్డంలో అబద్ధమేముంటది? తప్పేటుంది?

మొగజాతే అంతేకదా! చందమామలాటి పెళ్ళామున్నా సింతకొమ్మలాటి పరాయిదాన్ని మూసేసరికి ఎక్కడలేని మజా పుడుతుంది. నా బతుకులో కష్టాలన్నీ ఎంట

ఎంట పారివచ్చినై

నా కొడుకుని అమ్మోరు వొట్టు వెలిపోయింది. ఈ పెపంచంలో నే నొంటరిదాన్నయిపోనాను...-నే నొంటరి దాన్నయి పోనాను...

ఆమె చాలా ఎమోషనల్‌గా చెప్పింది. వెక్కుతూ చెప్పింది. మధ్య మధ్య దుఃఖోద్రేకంతో ముక్కు చీదుతూ చెప్పింది. ఉన్నట్టుండి ఆమె రూపం మారింది.

విరిసిన పొగడ చెట్టల్లే ఆమె ఎదిగి పెద్దగా నవ్వి... దీనంగా నా కళ్ళలోకి చూస్తో...

"తల్లీ ...! నాయమ్మా... నా కొడుకుని నాకు తెచ్చియ్యరూ...

ఈ ఒక్క సాయం చెయ్యండి...

ఆ ఠఃమె మానసిక స్థితికూడా సరిగా లేనట్టుంది. బుద్ధుడుకూడా ఓసారి ఇటువంటి చిక్కుల్లోనే పడ్డాడు — మహానుభావుడు కాబట్టి చమత్కారంగా తప్పించుకున్నాడు. మనం సామాన్యులం కదా! ఆమె అభాగ్య జీవనానికి నా నిస్సహాయస్థితికి నా మనసు కదిలిపోయింది... నా కండ్లమ్మట నీళ్ళు కారాయి.

నిశ్శబ్దం మా మధ్య విషాదంలా నిల్చింది. ఓదార్చటానికి మాటలు దొరక్క అట్లే మౌనంగా ఉండిపోయాను. ఆమె ఇంకా భుజాలు కదిలేటట్లు వెక్కిళ్ళు పెడుతూ ఏడుస్తోంది—

స్టేషన్ ప్రక్కనున్న పెద్ద పెద్ద 'Flame of the Forest' చెట్లు ఆకులు చప్పుడు చేస్తూనే ఉన్నాయి. బహుశా మొండి మనసు కాబోలు వాటిది. గాలి ఉధృతం హెచ్చింది. పర్సులో చెయ్యిపెట్టి డబ్బు తీసాను. పది రూపాయలనోటు నా చేతికి వచ్చింది. అది ఆమె చేతిలో పెట్టాను. నా ప్రయాణ కాలం దగ్గరపడినట్లుగా పెద్ద శబ్దంతో రైలాగింది. నేను లోపలకి వెళ్ళి కిటికీవద్ద కూర్చున్నాను. నా కండ్లలో ఆమె దయనీయ స్థితికి నీళ్ళు నిల్చాయి.

రైలు కదిలే సమయానికి ఆమె పరుగున వచ్చి నన్ను ప్రశ్నించింది.

"తల్లీ... మీరేటి సేస్తుంటారు."

ఏమీలేదు... ఏవో నాలుగు కథలు వ్రాస్తాను... అర్థాంతరంగా ఆగాను.

అంటే... మీరూ నేనూ ఒక్కలాంటి పనే సేస్తున్నాం. మీరారాస్తుంటారు. నేను సెప్తుంట. ఆమె తర్వాత ఏమందో ... ఆ మాటలు రైలు వేగంలో కలిసిపోయాయి.

నేను స్థాణువే అయ్యాను.